క్లుప్తంగా

ఎమ్మెల్యేకు విగ్రహ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యే సునీతారెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న మాజీ సర్పంచ్, తండావాసులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని చెర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వరదవాని చెరువు తండాలో జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు డిసెంబర్ 3 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మాజీ సర్పంచ్, తండావాసులు ఎమ్మెల్యే సునీతారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దుర్గ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో రైతు పండుగ



రైతు పథకాలను వివరిస్తున్న సొసైటీ సీఈఓ

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట శుక్రవారం రైతు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పంట రుణమాఫీతో పాటు ఏడాది కాలంలో ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి చేపట్టిన అభివృద్ధి పనులను సొసైటీ సీఈఓ సిద్ధయ్య వివరించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందిస్తున్న నాయకులు

టేక్మాల్(మెదక్): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టేక్మాల్ రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నిమ్మ రమేశ్ ఆధ్వర్యంలో 73 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఇందులో జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, ఆర్ఐ సాయిశ్రీకాంత్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు యూసూఫ్, మాజీ మండల కోఆప్షన్ మజహర్, డైరెక్టర్లు రాజేశ్వర్‌గౌడ్, సంగయ్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కిషోర్, సాగర్, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

అడవులను కాపాడుకుంటేనే మనుగడ



మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ గీత

చేగుంట(తూప్రాన్): అడవులను కాపాడుకుంటే మనుగడ సాధ్యమని రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గీత అన్నారు. శుక్రవారం రుక్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో అడవులపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ గీత మాట్లాడుతూ.. అడవులను కాపాడుకుంటే సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. అడవులు ఉంటే ప్రకృతి సమతుల్యత ఉంటుందన్నారు. విద్యార్థులంతా తమ ఇళ్ల వద్ద మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ ఫారెస్ట్ ఆఫీసర్ మధుబాల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థలు బంద్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిజాంపేట(మెదక్): గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ రెసిడెన్షియల్, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలల్లో నాణ్యమైన భోజనం అందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సభ్యులు ప్రవీణ్, రాజు వేణు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- అల్లాదుర్గం సీఐ రేణుక
- కేజీబీవీ సందర్శన



టేక్మాల్ కేజీబీవీలో గుడ్లను పరిశీలిస్తున్న సీఐ

టేక్మాల్(మెదక్): హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అల్లాదుర్గం సీఐ రేణుక అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాలతో టేక్మాల్ కస్తూర్బా పాఠశాలను శుక్రవారం అల్లాదుర్గం సీఐ రేణుక, టేక్మాల్ ఎస్ఐ రాజేష్‌తో కలిసి సందర్శించారు. కేజీబీవీలోని పరిసరాలను, కూరగాయాలను, గుడ్లను, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. పాడైపోయిన కూరగాయాలతో పాటూ, కాలం చెల్లిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించరాదని సూచించారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెను ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా.. తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మండల ప్రత్యేక అధికారి నర్సింలు



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి నర్సింలు

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థినులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి, పీఆర్ ఈఈ నర్సింలు సూచించారు. మండల పరిధిలోని కూచారం గ్రామ శివారులోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పలకరించి వారికి అందిస్తున్న భోజనం, రోజూవారి దినచర్య గురించి ఆరా తీశారు. పరిసరాలు, వంటగది, కూరగాయలను, విద్యార్థినులు ఉండే గదులు, మరుగు దొడ్లు పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులకు రుచి, శుచి, శుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. భోజన విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

అంకితభావానికి మారుపేరు నాగరాజ్

కలెక్టర్ రాహుల్ రాజ్



బీసీ సంక్షేమశాఖ అధికారి నాగరాజుగౌడ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్

మెదక్‌జోన్: క్రమశిక్షణకు, అంకిత భావానికి బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి నాగరాజుగౌడ్ అని కలెక్టర్ రాహుల్‌రాజ్ కొనియాడారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని మాయగార్డెన్‌లో బీసీ సంక్షేమ అధికారి పదవీ విరమణ సందర్భంగా నాగరాజుగౌడ్‌ను సన్మానించారు. అనంతరం పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లానాయక్, మత్స్యశాఖ అధికారి మల్లేశం, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి రాజ్‌కుమార్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు



శివ్వంపేట నుంచి తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద చిన్నశంకరంపేట మండల బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. తెలంగాణ దీక్షా దివాస్ సందర్భంగా చిన్నశంకరంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన నాయకులు తెలంగాణ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జీ కంఠారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, కుమార్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. అనంతరం బైక్ ర్యాలీగా మెదక్ తరలివెల్లారు.

దీక్ష దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్‌లో శుక్రవారం తలపెట్టిన కేసీఆర్ దీక్ష దివస్‌కు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు హరికృష్ణ, చంద్రగౌడ్, మన్సూర్, వెంకట్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, నర్సింగరావు, నారాయణరావు, లక్ష్మణ్, భిక్షపతిరెడ్డి, రాంచెందర్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, జగన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నర్సాపూర్: బీఆర్ఎస్ పార్టీ శుక్రవారం చేపట్టిన దీక్ష దివస్‌ను పురస్కరించుకొని చౌరస్తాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మెదక్‌లో చేపట్టిన దీక్ష దివస్ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. నాయకులు చంద్రాగౌడ్, శేఖర్, నయీమొద్దీన్, రమణగౌడ్ తదితరులు ఉన్నారు.



కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చకచకా ధాన్యం కొనుగోళ్లు



కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని లారీలో లోడ్ చేస్తున్న సిబ్బంది

రేగోడ్(మెదక్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు రైతులకు వరంగా మారాయి. వరి ధాన్యం కొనుగోళ్లు చకచకా జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం రేగోడ్, కొత్వాన్‌పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా.. చౌదర్‌పల్లిలో కేంద్రం ఏర్పాటు చేసి దీనికింద మర్పల్లిలో మరొకటి (సబ్‌సెంటర్) ఏర్పాటు చేశారు. కొనుగోళ్లన్నీ ఇందిరా క్రాంతి పథం అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం అప్పగించడంతో ధాన్యాన్ని చకచకా కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు రేగోడ్‌లో 8,600ల బస్తాలకు గాను 7,900లు, చౌదర్‌పల్లి, మర్పల్లిలో 5,903 బస్తాలకు గాను 4,543, కొత్వాన్‌పల్లిలో 4,972 బస్తాలకు 3,833 బస్తాలను రైస్ మిల్లర్లకు వరి ధాన్యం బస్తాలను తరలించారు. రైతులకు డబ్బులను వెంటనే వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం సంగీత తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి



సదాశివపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): నారు పోసే ముందు రైతులు విత్తనాలు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలని మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సూచించారు. మండలంలోని తునికి వద్దగల కేవీకే శాస్త్రవేత్త రవికుమార్ పర్యవేక్షణలో శుక్రవారం మండలంలోని సదాశివపల్లిలో రైతులకు నారుమడి పెంపకంపై విద్యార్థులు అంజనాదేవి, సాత్విక, సాయితేజశ్విని, శివాని, వర్షిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారు వేసే ముందు విత్తనశుద్ధి కోసం కిలో వరి విత్తనాలను 1 గ్రాము కార్బెండిజిమ్ కలిపిన ద్రావణంలో 24 గంటల పాటు నానబెట్టాలన్నారు. తర్వాత మండెకట్టి మొలక వచ్చిన నారును నారుమడిలో చల్లుకోవాలని తెలిపారు. విత్తనశుద్ధితో రోగనిరోధకశక్తి లభిస్తుందన్నారు. నారుమడి దుక్కిలో కిలో నత్రజని, కిలో భాస్వరం, కిలో పొటాష్ ఎరువులు చల్లాలన్నారు. ప్రతీరోజు నారును గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. యాసంగిలో చలితీవ్రత నుంచి నారును రక్షించుకునేందుకు జింక్ సల్ఫేట్ స్ప్రే చేయాలన్నారు. నారుమడిలో ప్రతీరోజు ఉదయం, రాత్రి నీటికి తొలగించి కొత్త నీటిని పెట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు నర్సింగారావు, వీరయ్య, రైతులు జనార్దన్, జోగయ్య, వీరాగౌడ్, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ యూటీఎఫ్ మండల నూతన కమిటీ



శివ్వంపేట(నర్సాపూర్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కార్యదర్శులు రవి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చక్రుసింగ్, ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఆసియా ఫర్వీన్, ప్రధాన కార్యదర్శిగా కనకరాజు, కోశాధికారిగా రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రాములు, కార్యదర్శులు పలువురు నియామకమయ్యారు.

◆ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

చేగుంట (తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మెడివిజన్ ఐ కేర్ ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. 40 మందికి పరీక్షలు నిర్వహించి, మందులను అందించి మందులను అందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నర్సింలు, కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్, నాగరాజు, ముత్యంరెడ్డి, వైద్య సిబ్బంది భార్గవ్, దీప్ సింగ్, గిరీశ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.

◆ కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

శివ్వంపేట(నర్సాపూర్): మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనంతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశాడు. వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి వినతి పత్రం అందజేశారు. కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సబ్సిడీ గ్యాస్ ఇవ్వడంతో పాటు గుర్తింపు కార్డులు, గుడ్లకు అదనంగా బడ్జెంట్ కేటాయింపు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన కార్మికులు దుర్గమ్మ, లక్ష్మి, రంగమ్మ, నాగమణి, తదితరులు ఉన్నారు.

◆ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నబీసాబ్ (ఫైల్)

పాపన్నపేట(మెదక్): పాముకాటుతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన కటికె నబీసాబ్ (36) ఈ నెల 23న పశువులను మేపడానికి వెళ్లగా, గ్రామశివారులో పాము కరిచింది. వెంటనే మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం గురువారం సాయంత్రం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడి అన్న షాదుల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

◆ క్షీరాభిషేకం

చిన్నశంకరంపేట(మెదక్): రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. దీంతో మండలంలోని శాలిపేట గ్రామంలో శుక్రవారం రైతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

◆శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): పశువైద్యశాఖ నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి రాజు చెప్పారు. శుక్రవారం మండలంలోని దేవులపల్లిలో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులు ఎదకు రాగానే కృత్రిమ గర్భాధారణ చేయించాలని చెప్పారు. దీంతో మేలు జాతి దూడలు పుడుతాయని రైతులకు పాడిపరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈసందర్భంగా పది గేదెలకు కృత్రిమ గర్భాధారణ, 30పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలతో పాటు నట్టల నివారణ, సాధారణ చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, గోపాల మిత్ర సూపర్‌వైజర్ సత్యనారాయణ, గోపాల మిత్రలు నెల్లూర్, లక్ష్మీనర్సయ్య, విఠల్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల వైద్యాధికారి రాజు

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



రేగోడ్: ఉపాధ్యాయుడు రవిని సన్మానిస్తున్న ఎంఈఓ గురునాథ్ తదితరులు



చేగుంట (తూప్రాన్): సీహెచ్ఓకు జ్ఞాపికను అందిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

ఎంఈఓ గురునాథ్

రేగోడ్(మెదక్): చేసిన సేవలే గుర్తింపునిస్తాయయని ఎంఈఓ గురునాథ్ అన్నారు. రేగోడ్ ఎంఆర్సీ కార్యాలయంలో సీఆర్పీగా 12 ఏళ్ల పాటు విధులు నిర్వర్తించి ఇటీవల ఉపాధ్యాయుడిగా ఎంపికై, వెళ్లిన రవిని శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు సుశీల, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు అంజుబాబు, అశోక్, ఈశ్వరప్ప, శ్రీనివాస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు సంతోష్ కుమార్, సిద్ధు, సంగయ్య, వీరన్న పాల్గొన్నారు.

పదవీ విరమణ సర్వ సాధారణం

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వ సాధారణమని, శేష జీవితం ఆనందంగా గడపాలని ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి, ఎంఈఓ మల్లేశం అన్నారు. శుక్రవారం మండలంలోని కాళ్లకల్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి పదవీ విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, టీపీటీఎఫ్, తపస్, పీఆర్టీయూ, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింగం, యాదగిరి, వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట (తూప్రాన్): పదవీ విరమణ అనంతరం సేవా కార్యక్రమాలు చేయాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అన్నారు. చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ కిషన్ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ పొందుతున్న సీహెచ్ఓ కిషన్‌కు మెమొంట్లతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ



కౌడిపల్లి జూనియర్ కళాశాలలో సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠలో పూజలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్లు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీవిద్య సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ వేదపండితుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో లెక్చరర్లు, విద్యార్థులు హోమం నిర్వహించి, విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతోపాటు కళాశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో లెక్చరర్లు సురేందర్‌రెడ్డి, మనికాంతరావు, గిరిధర్‌రావు, దుర్గయ్య, చంద్రయ్య, శ్రీనివాస్, భాస్కర్, లక్ష్మారెడ్డి, లత, షబ్బీర్‌అలి, లైబ్రరీయర్ మాధవి, ప్రిన్సిపాల్ వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీరోడ్ల నిర్మాణ పనులు

పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ



పనులను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ

తూప్రాన్: మున్సిపల్ పరిధిలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ మామిళ్ల జ్యోతికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టణంలోని 13, 16, 15, 16 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డి, నాయకులు రవీందర్‌గుప్తా, కృష్ణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు బోరు మోటార్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారం గ్రామంలోని ఎరుకల వాడలో నీటి ఎద్దడిని తీర్చేందుకు (జీబీఎం) సిద్దిపేట స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బోరువేసి మోటార్ బిగించారు. దీంతో గ్రామ మాజీ సర్పంచ్ నాగరాజు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జెస్సీ సిల్వనాస్, రవిని అభినందించారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్లు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ టూర్‌కి విజ్ఞానజ్యోతి విద్యార్థులు



స్టడీటూర్‌కు వచ్చిన విజ్ఞానజ్యోతి ఫ్యాకల్టీ, ఎంబీఏ విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు విజ్ఞానజ్యోతి ఎంబీఏ విద్యార్థులు స్టడీటూర్‌కు వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి యునివర్సిటీ ఫ్యాకల్టీ డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ సుబ్రామిని, డాక్టర్ పద్మజా, డాక్టర్ అమంత్‌హుస్సెన్ ఆధ్వర్యంలో ఎంబీఏ చదువుతున్న 120 మంది విద్యార్థులు శుక్రవారం మండలంలోని తునికి విజ్ఞానజ్యోతి వ్యవసాయ కళాశాలకు వచ్చారు. అక్కడి నుంచి తునికి, ముట్రాజ్‌పల్లి, నాగ్సాన్‌పల్లి, కౌడిపల్లి గ్రామాలకు వచ్చారు. ఈ సందర్భంగా తునికిలో గ్రామస్తులతో మాట్లాడి జీవనవిధానం, గ్రామాల్లో ప్రజల సదుపాయాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు కౌడిపల్లి, ముట్రాజ్‌పల్లిలో టమాట రైతు మహిపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం సందర్శించి టమాట, క్యాప్సికం పంటను పరిశీలించారు. పంటసాగు, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ, సస్యరక్షణ చర్యలు, దిగుబడి, మార్కెటింగ్, లాభనష్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు నాగ్సాన్‌పల్లిలో రైతు కృష్ణ పౌల్ట్రీఫాంను పరిశీలించి గేదెల పెంపకం, వాటి దాన, పాల దిగుబడి, పాల విక్రయం గురించి అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో విజ్ఞానజ్యోతి ఫీల్డ్ మేనేజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.